# పల్లె వెలుగు
తెలుగు దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
సబ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ పేజీలు : 8 సంపుటి : 13 - సంచిక 178 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ ఆదివారం 10- 11 - 2024 వెల-2





పవన్ కళ్యాణ్‌తో డీజీపీ భేటీ.. ఆ విషయంలో కీలక ఆదేశాలు..



# రాష్ట్ర పర్యాటక రంగంలో అద్భుత ఆవిష్కరణ



# సీ ప్లేన్

శ్రీశైలం- నంద్యాల ప్రతినిధి. నవంబర్ 09 . పల్లె వెలుగు న్యూస్

ఏపీలో తొలిసారి సీ ప్లేన్ పర్యాటకాన్ని ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

విజయవాడ ప్రకాశం బ్యారేజ్ పున్నమి ఘాట్ నుంచి శ్రీశైలానికి స్లీప్లేన్ లో ప్రయాణించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర విమానయ శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

ఏపీలో తొలిసారి సీప్లేన్ సేవలు ప్రారంభం

పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో... శ్రీశైలం పాతాళ గంగలో సీ ప్లేన్ డెమో లాంచ్ కార్యక్రమం నిర్వహించారు.

ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ మరియు ఎఫ్ఐసీసీఐ పార్ట్నర్స్ గా ఉన్నారు. శనివారం విజయవాడ పున్నమి ఘాట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "సీ ప్లేన్" ప్రారంభించి కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి అందులో ప్రయాణించి శ్రీశైలానికి విచ్చేశారు. శ్రీశైలం పాతాళగంగలో సురక్షితంగా "సీ ప్లేన్" ల్యాండ్ అయ్యింది.

ఈ అద్భుత ఆవిష్కరణ వీక్షించిన పాతాళగంగ లోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తమ హర్షధ్వానాల మధ్య ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డి, కందుల దుర్గేష్, ఆనం రామనారాయణ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గౌరు చరితా రెడ్డి తదితరులు ముఖ్యమంత్రికి ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం పాతాళగంగ నుంచి రోప్ వే లో శ్రీశైలం చేరుకొని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దర్శనం చేసుకున్నారు.



## శ్రీశైలం లో శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు

## అర్చకులు, వేదపండితులకే ఉద్యోగ, ఉపాధి కల్పించాలని సీఎం కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 09 . పల్లె వెలుగు న్యూస్


వివరాలు 7లో


## ముఖ్యమంత్రి కి స్వాగతం పలికిన జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

నంద్యాల ప్రతినిధి. పల్లె వెలుగు న్యూస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ -శ్రీశైలం మధ్య సీ ప్లేన్ సర్వీస్ ప్రయోగాత్మకంగా ప్రారంభించిన సందర్భంగా నంద్యాల జిల్లా శ్రీశైలంనకు విచ్చేసిన ముఖ్యమంత్రి కి పాతాళగంగ బోటింగ్ ప్రదేశం వద్ద స్వాగతం నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పలికారు.



# రాష్ట్ర పర్యాటక రంగంలో అద్భుత ఆవిష్కరణ “సీ ప్లేన్”





## శ్రీశైలం లో శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు









## తాండవ మల్లేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### -భక్తిశ్రద్ధలతో పల్లకి సేవ

కొత్తపల్లి: నవంబర్ 9 పల్లె వెలుగు న్యూస్

శ్రీ కోధినామ సంవత్సర ఆశ్వయుజ మాసం కార్తీకమాసం సందర్భంగా శనివారం 8 వరోజు మండల కేంద్రంలో వెలసిన శ్రీ పార్వతీ సమేత తాండవ మల్లేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి పూజా కార్యక్రమాలు, అభిషేక పూజలు, కుంకుమార్చన తదితర పూజాకార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి 7 గంటలకు స్వామి వార్ల ఉత్సవ మూర్తులను పల్లకిలో వేయించింప చేసి గ్రామ నలుమూలల మంగళవాయిద్యాల నడుమ పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు.



## ఏలూరు జిల్లాలో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు.. పవన్ కల్యాణ్ సీరియస్

ఏలూరు జిల్లా: ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాధపురంలో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరిపినట్లు అధికారులు నిర్ధారించారు. ఈనెల 1వ తేదీన ద్వారకా తిరుమల మండలం ఐ యస్ జగన్నాధపురంలో దీపం 2 కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో కొండ దిగువున గ్రావెల్ తవ్వకాలను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిశీలించారు. తవ్వకాలపై విచారణ చేసి తనకు రిపోర్ట్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో యంత్రాంగం కదిలింది.

20.95 ఎకరాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా రెడ్ గ్రావెల్ తవ్వకాలు జరిగినట్లు అధికారులు నిర్ధారణ చేశారు. సుమారు 6 లక్షల క్యూబిక్ మీటర్లు అక్రమంగా రెడ్ గ్రావెల్ తవ్వకాలు జరిగినట్లు గుర్తించారు. ఒకచోట పర్మిషన్ తీసుకుని మరొకచోట తవ్వినట్టు గుర్తించారు. బాధ్యులైన రెవెన్యూ , మైనింగ్ అధికారులకు కలెక్టర్ వెట్రిసెల్వి షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నారు.తవ్వకాలు జరిపిన బెకెమ్ ఇన్‌ఫ్రా సంస్థకు కూడా నోటీసులు పంపించారు. భారీ తవ్వకాల కారణంగా కొండపై పచ్చదనం దెబ్బతిన్నట్లు గుర్తించారు. విచారణ చేసి అటవీ శాఖ అధికారులు నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం అక్రమ తవ్వకాలు జరిగిన కొండ పక్కన మరో కొండపై జోరుగా గ్రావెల్ తవ్వకాలు సాగుతున్నాయి. వీటిపై కూడా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**ఆగని అక్రమార్కుల దందా**

ఏపీలో ప్రభుత్వం మారి నెలలు గడుస్తున్నప్పటికీ సహజ వనరుల దోపిడీ యథావిధిగానే కొనసాగుతోంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ అక్రమార్కుల దందా మాత్రం ఆగడంలేదు. ఎవరు అధికారంలో ఉంటే.. వారితో సన్నిహితంగా ఉంటూ ప్రభుత్వ భూములు, కొండవాలు ప్రాంతాల్లో మట్టి, గ్రావెల్ తవ్వకాలు యథేచ్ఛగా సాగిస్తున్నారు. రియల్ ఎస్టేట్ వెంచర్లు, లేఅవుట్‌లలో మెరక పనులకు గ్రావెల్, మట్టి తరలించి భారీగా సొమ్ము చేసుకుంటున్నారు.





# కూటమి ప్రభుత్వం నామినేటేడ్ పదవుల రెండో జాబితా

1. అడ్వైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ( మైనార్టీ అఫైర్స్ ) క్యాబినెట్ ర్యాంక్ - మహమ్మద్ షరీఫ్ ( నర్సాపురం-టిడిపి )
2. అడ్వైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ( స్టూడెంట్స్ ఎథిక్స్ అండ్ వాల్యూస్ ) క్యాబినెట్ ర్యాంక్ - చాగంటి కోటేశ్వర్ రావు
3. ఏపీ శెట్టి బలిజ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - కూడిపూడి సత్తిబాబు ( రాజమండ్రి - టిడిపి)
4. ఏపీ గవర వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - మాల సురేంద్ర ( అనకాపల్లి - టిడిపి )
5. ఏపీ కళింగ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - రోనంకి కృష్ణం నాయుడు ( నరసన్నపేట - టిడిపి )
6. ఏపీ కొప్పుల వెలమ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్- పీవీజీ కుమార్ ( మాడుగుల - టిడిపి )
7. ఏపీ కురుబ - కురుమ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - దేవేంద్రప్ప ( ఆదోని - టిడిపి )
8. ఏపీ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - ఆర్ సదాశివ ( తిరుపతి - టిడిపి )
9. ఏపీ రజక వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - సావిత్రి ( అడ్వొకేట్ - బీజేపీ )
10. ఏపీ తూర్పు కాపు వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - పాలవలస యశస్వి ( శ్రీకాకుళం - జనసేన )
11. ఏపీ వాల్మీకి - బోయ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - కపట్రాల సుశీలమ్మ ( బోజమ్మ ) ( ఆలూరు - టిడిపి )
12. ఏపీ వన్యకుల క్షత్రియ ( వనేరెడ్డి, వన్నికాపు, పల్లి కాపు, పల్లి రెడ్డి) కోపరేటివ్ ఫైనాన్స్ కొర్పొరేషన్ లిమిటెడ్ - సి ఆర్ రాజన్ ( చంద్రగిరి -టిడిపి)
13. ఏపీ యాదవ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - నరసింహ యాదవ్ ( తిరుపతి - టిడిపి )
14. ఏపీ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - చిలకలపూడి పాపారావు ( రేపల్లె - జనసేన)
15. ఏపీ గౌడ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - వీరంకి వెంకట గురుమూర్తి ( పామర్రు - టిడిపి )
16. ఏపీ కోపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ - గండి బాబ్జి ( పెందుర్తి - టిడిపి)
17. ఏపీ శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ విజయవాడ - మంజులా రెడ్డి రెంటిచింతల - ( మాచర్ల - టిడిపి)
18. ఏపీ స్టేట్ బయో - డైవర్సిటీ బోర్డు - నీలాయపాలెం విజయకుమార్ (తిరుపతి - టిడిపి )
19. ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ - జీవి రెడ్డి ( మార్కాపురం - టిడిపి )
20 . ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ - మన్నవ మోహన్ కృష్ణ ( గుంటూరు వెస్ట్ టిడిపి )
21. ఏపీ కల్చరల్ కమిషన్ - తేజస్వి పొడపాటి ( ఒంగోలు - టిడిపి)
22. ఏపీ ఎన్విరాన్మెంట్ మ్యానేజ్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ - పొలంరెడ్డి దినేష్ రెడ్డి ( కోవూరు - టిడిపి )
23. ఏపీ ఫారెస్ట్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - సుజయ్ కృష్ణ రంగారావు ( బొబ్బిలి - టిడిపి )
24. ఏపీ గ్రంధాలయ పరిషద్ - గోనుగుంట్ల కోటేశ్వర రావు ( నరసరావుపేట - టిడిపి )
25. ఏపీ ఇండస్ట్రియల్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ - దేగల ప్రభాకర్ ( గుంటూరు ఈస్ట్ - టిడిపి )
26. ఏపీ ఖాదీ అండ్ ఇండస్ట్రీస్ బోర్డు ( కేకే చౌదరి - కోడూరు - టిడిపి )
27. ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - చిల్లపల్లి శ్రీనివాస రావు ( జనసేన )
28. ఏపీ రోడ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - ప్రగడ నాగేశ్వర రావు ( యలమంచిలి - టిడిపి )
29. ఏపీ స్టేట్ అగ్రికల్చర్ మిషన్ - మరెడ్డి శ్రీనివాస రెడ్డి ( ఒంగోలు - టిడిపి )
30. ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవెలప్మెంట్ అధారిటీ - ఆనం వెంకట రమణా రెడ్డి ( నెల్లూరు రూరల్ - టిడిపి )
31. ఏపీ స్టేట్ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ - రఘురామ రాజు గొట్టిముక్కల ( విజయవాడ సెంట్రల్ - టిడిపి )
32. ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అధారిటీ - సావల దేవదత్ (తిరువూరు - టిడిపి )
33. ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ - రావి వెంకటేశ్వర రావు ( గుడివాడ - టిడిపి )
34. ఏపీ ఉమెన్స్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ - కావాలి గ్రీష్మ ( రాజాం - టిడిపి )
35. ఏపీఎస్ఆర్టిసి రీజనల్ బోర్డు ఛైర్మెన్ ( దోన్ను దొర - టిడిపి( విజయనగరం జోన్ ) , రెడ్డి అప్పల నాయుడు - జనసేన( విజయవాడ జోన్ ), సురేష్ రెడ్డి - బీజేపీ( నెల్లూరు జోన్ ) , పోలా నాగరాజు - టిడిపి ( కడప జోన్ )
36. ఏపీ హ్యాండ్ లూమ్ కోపరేటివ్ సొసైటీ - సజ్జా హేమలతా ( చీరాల - టిడిపి )
37 . ఏపీ నాటక అకాడమీ - గుమ్మడి గోపాల కృష్ణ ( పామర్రు - టిడిపి )
38. ఎన్టీఆర్ వైద్య సేవ - సీతారామ సుధాకర్ ( విశాఖపట్నం సౌత్ - టిడిపి )
39. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ మిషన్ - కొమ్మారెడ్డి పట్టాభి రామ్ ( విజయవాడ వెస్ట్ - టిడిపి )
40 . అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ - స్వామినాయుడు ఆలాడ ( అమలాపురం - టిడిపి )
41. అనంతపూర్ - హిందూపూర్ అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ - టిసి . వరుణ్ - అనంతపూర్ - జనసేన )
42. అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ - రూపానంద రెడ్డి ( కోడూరు - టిడిపి )
43. బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ - సలగల రాజశేఖర్ బాబు ( బాపట్ల - టిడిపి )
44. బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ - తెంటు లక్ష్మి నాయుడు ( బొబ్బిలి - టిడిపి )
45. చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ - కే. హేమలత ( చిత్తూరు - టిడిపి )
46. కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ - తుమ్మల రామస్వామి ( కాకినాడ - జనసేన )
47. కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ - సోమిశెట్టి వెంకటేశ్వర్లు ( కర్నూలు - టిడిపి )
48. మచిలీపట్టణం అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ - మట్టా ప్రసాద్ ( మచిలీపట్నం - బీజేపీ )
49. నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ - కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ( నెల్లూరు రూరల్ - టిడిపి )
50. రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ - బోడ్డు వెంకటరమణ చౌదరి ( రాజానగరం - టిడిపి )
51. శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ - కోరికన రవికుమార్ ( శ్రీకాకుళం - జనసేన )
52. విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవెలప్మెంట్ అధారిటీ - ప్రణవ్ గోపాల్ ( విశాఖపట్నం ఈస్ట్ )
53. ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ - ముస్తాక్ అహ్మద్ ( నంద్యాల టిడిపి )
54. ఏపీ ఆర్య వైశ్య వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - డి. రాకేష్ ( విజయవాడ వెస్ట్ - టిడిపి)
55 . ఏపీ క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - వి. సూర్యనారాయణ రాజు ( కనకరాజు సూరి ) ( భీమవరం - జనసేన )
56. ఏపీ స్టేట్ కాపు వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - కొత్తపల్లి సుబ్బారాయుడు ( నరసాపురం - జనసేన)
57. ఏపీ మాదిగ వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - ఉండవల్లి శ్రీదేవి ( తాడికొండ - టిడిపి )
58. ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ ( ఒంగోలు - జనసేన )
59. ఏపీ గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ - కిడారి శ్రావణ్ ( అరకు వ్యాలీ - టిడిపి )

# కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ దేయం







## -నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 09. పల్లె వెలుగు న్యూస్ ):నంద్యాల నియోజకవర్గ గోస్పాడు మండలంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారుఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ కార్యకర్తల బాగే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని, ఇందుకోసం జీవితా బీమాతో కూడిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని వెల్లడించారు. పార్టీ సభ్యత్వం కేవలం రూ.100. లేనని, ఈ సభ్యత్వంపై రూ.5 లక్షల వరకు బీమా సదుపాయం కల్పిస్తున్నారని తెలిపారు. ప్రమాదవశాత్తూ ఎవరైనా మృతిచెందితే ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఇన్స్యూరెన్స్ తో పాటు మట్టి ఖర్చుల కోసం మరో రూ.10 వేలు ఇవ్వనున్నట్లు ఫిరోజ్ తెలిపారు. ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకోవాలని తెలియచేసారు. తెదేపా సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. సభ్యత్వ నమోదు ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించి కుటుంబ సభ్యులకు, బంధువులకు సభ్యత్వం చేయించాలని. భవిష్యత్ లో కార్యకర్తలకు, నాయకులకు ఏవైనా పదవులు రావాలన్నా.. కచ్చితంగా సభ్యత్వ నమోదు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు . వైసీపీ ఐదేళ్లలో చేయని అభివృద్ధిని ఐదు నెలల్లోనే చేసి చూపాం మని రాష్ట్రవ్యాప్తంగా ఒక పక్క సంక్షేమం తో పాటు అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం దూసుకెళ్తోందిని ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గోస్పాడు మండలం టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సిపిఎం పోరాటం




నంద్యాల ప్రతినిధి. నవంబర్ 09 . పల్లె వెలుగు న్యూస్ ):సిపిఎం పార్టీ నంద్యాల మండలం మూడవ మండల మహా సభ నంద్యాల సిపిఎం పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ రత్నమయ్య అధ్యక్షతన జరిగిన మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ నాగరాజు ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అధిక ధరలు నిరుద్యోగం ఆకలి దారిద్రంలో భారతదేశ నూట ఐదవ స్థానంలో ఉందని ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడానికి జమిలి ఎన్నికలు ప్రజల మధ్య చీలిక తేవడానికి మతం పేరుతో రాజ్యమేలుతున్నారని తెలిపారు.రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం మద్యంతో ప్రజలను బాగా తాగించి లాభాలు పొందడానికి ప్రయత్నిస్తున్నారని ఇసుక ఇప్పటికి అందని పరిస్థితి ఉందని సూపర్ సిక్స్ పథకాలు కోతలు పెట్టడానికి ప్రయత్నిస్తారని తెలిపారు.అనంతరం మూడు సంవత్సరాల కాలంలో చేసిన పోరాటాలు ఆందోళనలు ఉద్యమ నిర్మాణాన్ని నివేదిక ప్రవేశపెట్టారు అనంతరం భవిష్యత్ కర్తవ్యాలు రూపొందించడం జరిగింది ప్రభుత్వం వరి కోతలు ప్రారంభం అవుతున్నాయి .కాబట్టి మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, మండలంలో ఇళ్ల స్థలాలు లేని వాళ్లకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కొత్త రేషన్ కార్డులు పెన్షన్లు మంజూరు చేయాలని కొత్తగా నిర్మించిన కాలనీలకు రోడ్ల సౌకర్యం కల్పించాలని మహాసభ తీర్మానం చేయడం జరిగింది .సింగవరం ఈర్నపాడు భూ



సమస్యలపై ఆందోళన నిర్వహించాలని తీర్మానించారు పెట్టుబడి సహాయం రైతులకు అందించాలని తీర్మానించారు .ఈ మహాసభలో పార్టీ మండల కమిటీ నీ ఏకీభవంగా ఎన్నుకోవడం జరిగింది నంద్యాల సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా వి. బాల వెంకట్ ను ఎన్నుకోవడం జరిగింది .కమిటీ సభ్యులుగా రత్నమయ్య రామయ్య, తిరుపతయ్య, నిర్మలమ్మ, వలి, యూసుఫ్, సాంసంన్, శ్రీనివాస గౌడ్, కృష్ణ, సునీత, జయన్న లను ఏకీభవంగా ఎన్నుకోవడం జరిగింది కార్యక్రమంలో పార్టీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఉండవల్లి శ్రీదేవి కి తగిన న్యాయం జరిగింది

### మదిరే టిడిపి లీడర్ వీరేష్



ఆదోని ప్రతినిధి ,నవంబర్ 9 పల్లె వెలుగు న్యూస్ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఆయంలో ఏపీ మాదిగ ముద్దుబిడ్డ మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి కి తగిన న్యాయం జరిగిందని మదిరే టిడిపి లీడర్ వీరేష్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నామినేట్ పోస్టుల్లో ఏపీ మాదిగ వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనల్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్గా ఉండవల్లి శ్రీదేవి పేరు ప్రకటించడం పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ ఆయంలోనే మాల మాదిగలకు నిజమైన న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది. అదేవిధంగా రాబోయే కాలంలో కూడా మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు కు క్యాబినెట్ హోదా దక్కుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది.

## సీఎం మొదటి సంతకం మెగా డీఎస్సీ ఏమయింది-డివైఎఫ్ఐ




ఎమ్మిగనూరు ప్రతినిధి , పల్లె వెలుగు న్యూస్ కూటమి ప్రభుత్వం భారీ మెజార్టీతో గెలిచిన వెంటనే సీఎం చంద్రబాబు నాయుడు సీఎం ఓదాలో మొదటి సంతకం మెగా డిఎస్సి పై పెట్టారు. డిసెంబర్ నెలలోపు డీఎస్సీ పరీక్షలు పూర్తి చేస్తామని ప్రకటించారు. ప్రస్తుతం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ జిల్లా కార్యాలయంలో నాయకులతో కలిసి విమర్శించారు. వెంటనే ఎలాంటి కాలయాపన చేయకుండా డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని మరియు ఆన్లైన్ పరీక్ష వల్ల నార్మలైజేషన్ చేసినప్పటికీ సరిగా న్యాయం జరగడం లేదని అందుకే డీఎస్సీ పరీక్షను ఆఫ్లైన్లో నిర్వహించాలి లేదా జిల్లా అభ్యర్థులందరూ ఒకే పేపర్ పరీక్ష రాసే లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు డీఎస్సీ అభ్యర్థులు ఆందోళన చెందకండి అని చెబుతూనే మరోవైపు నోటిఫికేషన్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందని తెలిపారు. ఎమ్మెల్సీ టీచర్ ఎన్నికలు, తరువాత గ్రాడ్యుయేట్ ఎన్నికలు ఇలా ఎన్నికల నోటిఫికేషన్ల కారణంగా చాలా సమయం పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. కావున సీఎం పెట్టిన మొదటి సంతకానికి ప్రాధాన్యత ఉండాలి అంటే వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని, అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు ఎవరికి అన్యాయం జరగకుండా పారదర్శకంగా ఉండాలి అంటే జిల్లా మొత్తం ఒకటే పేపర్ పరీక్ష రాసే లాగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం కాలయాపన చేస్తే నిరుద్యోగులు 6 సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న డీఎస్సీ నోటిఫికేషన్ రాకపోవడంతో నిరాశ నిస్పృహలతో ఉన్నారని కూటమి ప్రభుత్వానికి కూడా వ్యతిరేకమైన భావనలు యువతలో పెరుగుతాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, నగర అధ్యక్ష కార్యదర్శులు గౌతమ్, హుస్సేన్ బాషా జిల్లా నాయకులు అబ్దుల్లా, రంగప్ప, నాయకులు శివ సురేష్ లక్ష్మన్న భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా దూసుకుపోతున్న టిడిపి సభ్యత్వాల నమోదు.




పల్లె వెలుగు న్యూస్ /చాగలమర్రి న్యూస్ :
చాగలమర్రి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ ఆన్సర్ భాష తెలిపారు. శనివారం స్థానిక నాలుగవ ఎంపీటీసీ ఇంచార్జ్ నాగరాజు ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.4వ ఎంపీటీసీ ఇన్చార్జి జెట్టి నాగరాజు కులూరు రస్తా పరిధిలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముమ్మరంగా దూసుకుపోతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆదేశాలతో చాగలమరి పట్టణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం పటిష్టంగా చేపట్టామన్నారు. ప్రతి తెలుగుదేశం నాయకులు , కార్యకర్త టిడిపి అభిమానులు తప్పనిసరిగా సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు. పార్టీ సభ్యత్వ నమోదుతో కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అలాంస గారి హనీఫ్ , రియాజ్ , టైలర్ ఖాదర్ , దాదా బీడి బాషా , టి.నరసింహ , జెట్టి సాయి , బారిక్ చామల్ బాషా , అజీమ్ , టీడీపీ నాయకులు , పార్టీ అభిమానులు , తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ విద్యా దినోత్సవ వ్యాసరచన పోటీలు




నంద్యాల ప్రతినిధి. నవంబర్ 09 .పల్లె వెలుగు న్యూస్ :స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి,భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవం సందర్భంగా నవంబర్ 11 జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకుని, ఐఎంఏ నంద్యాల,లయన్స్ క్లబ్ నంద్యాల సంయుక్త నిర్వహణలో శనివారం రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల విద్యార్థులకు తెలుగు, ఆంగ్ల భాషలలో వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం- సందేశం" అన్న అంశంపై 90 నిమిషాలు కేటాయించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో పాల్గొన్న 200 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ జి.రవికృష్ణ, ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు,లయన్స్ క్లబ్ నంద్యాల అధ్యక్షులు నిజాముద్దీన్, కోశాధికారి మామిళ్ల నాగరాజు, రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, కళారాదన యువజన విభాగం అధ్యక్షులు పత్తి రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ ,డాక్టర్ మధుసూదన రావు,నిజాముద్దీన్ మాట్లాడుతూ తెలుగు, ఆంగ్ల భాషలలో వేరువేరుగా ప్రథమ, ద్వితీయ,తృతీయ మరియు రెండు స్పెషల్ జ్యూరీ బహుమతులకు విజేతలను ఎంపిక చేసి 11వ తేదీ రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహించే జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమంలో బహుమతులుగా దేశ నాయకుల పుస్తకాలు, జ్ఞాపికలు,బహుమతి ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ మధుసూదన్ రావు నిజాముద్దీన్ స్పాన్సర్ చేసి సహకారం అందించారు.

## ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల, కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

### ఎన్ ఎస్ యు ఐ తెలుగు విజయ్ కుమార్




డోన్ : పల్లె వెలుగు న్యూస్ నవంబర్ 09 ప్రభుత్వ సెలవు దినాలలో కూడా తరగతులను నిర్వహించిన ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలపై చర్య తీసుకోవాలి.

విద్యార్థులు ఒత్తిళ్లకు లోనై చెడుదోవ పడుతున్నారు.. తల్లిదండ్రులు వారి సమయాన్ని పిల్లకు కేటాయించకపోవడమే దీనికి కారణం.డోన్ లోని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో మరియు కళాశాలలో తమకు ఇష్టం వచ్చిన విధంగా, ప్రభుత్వాలను సైతం లెక్కచేయకుండా ప్రభుత్వ నిబంధనలను, ప్రభుత్వ అధికారుల ఆదేశాలను ఏమాత్రం పాటించకుండా వారికి నచ్చిన విధంగా వ్యవహరించడం ప్రభుత్వ అధికారుల వైఫల్యమే కారణమని ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు తెలుగు విజయ్ కుమార్ అన్నారు.

డోన్ లోని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు కళాశాల యాజమాన్యం విద్యార్థుల పట్ల వారి జీవితాల పట్ల ఇటువంటి చిత్తశుద్ధి లేకోకుండా, వారి ఆరోగ్యాల పట్ల ఏమాత్రం ఆలోచనలు చేయకుండా కేవలం వారు చెప్పినట్లు జరగాలని ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తున్నారని, విద్యార్థుల చట్టాలను పాటించకుండా విద్యార్థుల హక్కులను కాల రాస్తున్నారని,

అయితే విద్యార్థుల హక్కులను కాపాడవలసిన అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకపోవడం పై ప్రజలలో ఎన్నో అనుమానాలు తలెత్తుతున్నాయని , అయితే ఇప్పటికైనా విద్యాధికారులు ఇటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై వారు చేస్తున్న అధిక ఫీజు దోపిడీపై , విద్యార్థులపై శారీరకంగా మానసికంగా వేధిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు , కళాశాలపై చర్యలు తీసుకొని ప్రభుత్వ నియమాలను ఉల్లంఘించకుండా చూడాలని విద్యార్థుల చట్టాలను కాపాడాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో ఎన్నిక నాయకులు జగన్, మధు, నవీన్ ,కార్తీక్, హర్ష, రవి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ చట్టాలపై అవగాహన ఉండాలి

### సీనియర్ సివిల్ జడ్జి ఎస్ శైలజ



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 9 పల్లె వెలుగు న్యూస్ ఆళ్లగడ్డ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ భవనంలో శనివారం నాడు ఏర్పాటు చేసిన న్యాయ సేవ దినోత్సవం సందర్భంగా అయిదవ అదనపు జిల్లా జడ్జి ఆర్ వి విఎస్ మురళి కృష్ణ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి ఎస్ శైలజ న్యాయ సేవా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ సీఐ చిరంజీవి ,ఆళ్లగడ్డ ఎంపీడీవో మహబూబ్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి ఎస్ శైలజ మాట్లాడుతూ న్యాయ సేవా చట్టం 1987 అక్టోబర్11నరూపొందించబడి నవంబర్ 11న అమలులోకి వచ్చిందన్నారు అందుకే ఈరోజు న్యాయ సేవ దినోత్సవంజరుపుకుంటున్నామన్నారు. ఈ న్యాయ సేవ దినోత్సవం 1995 సంవత్సరం జరుపుకున్నారన్నారు. అప్పటి నుండి నేటి వరకు న్యాయ సేవ యొక్క ముఖ్య ఉద్దేశం గురించి మరియు సామరస్యం ద్వారా కేసులను పరిష్కరించడం వంటి కార్యక్రమాలను న్యాయ సేవల యొక్క నిబంధనలను చేపట్టింది ఉచిత న్యాయ సహాయము మరియు ప్రతి ఒక్కరు క్రిమినల్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అప్పుడే ఎటువంటి తప్పులు చేయకుండా ప్రజల్లో మార్పు వస్తుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది పోలీస్ మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## జాతీయ జట్టు కోచ్ మేనేజర్ లు గా వెంకటేశ్వర్లు, ముస్తాహిర్.



నందికొట్కూరు నవంబర్ 9 పల్లె వెలుగు న్యూస్ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ నెల 12 నుండి 16 వరకు జమ్మూ కాశ్మీర్ లో జరగబోయే అండర్-14 బాలుర ఫెన్సింగ్ జాతీయ క్రీడలలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టుకు కోచ్ గా నంద్యాల జిల్లా మిడుతూరు మండలం చౌట్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ముస్తాహిర్ ను మేనేజర్ గా నంద్యాల జిల్లా మిడుతూరు మండలం కడుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ను నియమిస్తూ శనివారం నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి పి.జనార్ధన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారని నంద్యాల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వాహక కార్యదర్శి పి. శ్రీనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ జట్టుకు కోచ్, మేనేజర్ లు నియమించిన వీరు ఇరువురు స్వయానా జాతీయ స్థాయి మరియు విశ్వ విద్యాలయ స్థాయి క్రీడాకారులు మరియు ఎన్నో జాతీయ క్రీడలకు కోచ్ మేనేజర్ లుగా వ్యవహరించిన అనుభవంఉందన్నారు. ఈ సందర్భంగా కోచ్ మరియు మేనేజర్లుగా నియమితులైన ఫిజికల్ డైరెక్టర్లు నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా విద్యాశాఖ అధికారి జాతీయస్థాయి క్రీడాకారులకు ఇస్తున్నటువంటి స్పోర్ట్స్ డ్రెస్సును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కోచ్,మేనేజర్లతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ జట్టును క్రమశిక్షణతో ముందుకు నడిపించి విజయంతో తిరిగి రావాలని కోరారు.

## నూజివీడు ట్రిపుల్ ఐటీకి ఎన్టిపిసి నుంచి సిఎస్ఆర్ నిధులు రూ.12.17 కోట్లు మంజూరు చేయండి.

### - నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి.



డిల్లీ/ ఏలూరు, చీఫ్ బ్యూరో నవంబరు 09: పల్లె వెలుగు న్యూస్ ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని నూజివీడు ట్రిపుల్ ఐటీ కళాశాల ప్రయోగశాలల్లో పరికరాలుసమకూర్చుకునేందుకు ఎన్ టి పి సి నుంచి సి ఎస్ ఆర్ నిధులు (కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు) రూ. 12,17,39,355 మంజూరు చేయాలని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డిల్లీలోని స్కోప్ కంప్లెక్స్ కార్యాలయంలో ఆయనను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు.నూజివీడు ట్రిపుల్ ఐటీ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై వస్తున్న కథనాలపై స్పందిస్తూ తాను సెప్టెంబరు 13న సందర్శించిన సమయంలో విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి సందర్భంగా పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని, వాటిలో ముఖ్యంగా కాలం చెల్లిన అకడమిక్ లేబొరేటరీలు పనిచేయక పోవడంతో అవస్థలు పడుతున్నామని విద్యార్థులు తన వద్ద ప్రస్తావించారని ఎంపీ ఆయన దృష్టికి తీసుకెళ్లారు.వాస్తవానికి విశ్వవిద్యాలయం ఏర్పాటు సమయంలో అందించిన ప్రయోగశాలలు అప్‌గ్రేడ్ కాలేదని, ప్రస్తుతం 90% పరికరాలు సరిగా పనిచేయక పోవడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన బోధన అందడం లేదని తన పరిశీలనలో గుర్తించినట్లు ఎంపీ మహేష్ కుమార్ ఆయనకు వివరించారు.

ప్రయోగశాల పరికరాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన కొనుగోలు చేసి అప్‌గ్రేడ్ చేయాల్సి ఉన్నందున ల్యాబొరేటరీ పరికరాలను సమకూర్చుకునేందుకు అవసరమైన నిధుల మంజూరుకు యూనివర్సిటీ అధికారులు విభాగాల వారీగా అంచనాలు రూపొందించారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. భౌతిక శాస్త్రం విభాగానికి రూ. 9,62,580, కెమికల్ ఇంజనీరింగ్ రూ. 75,35,664, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ రూ. 4,98,00,000, ట్రిపుల్ఈకి రూ. 46,50,000, ఎంఎంఈకి రూ. 1,33,89,400, ఈసీఈకి రూ. 2,32,03,699, సివిల్ కి రూ. 6,47,758, మెకానికల్ ఇంజనీరింగ్రూ. 11,17,39,355, కెమిస్ట్రీకి 8,09,980, డార్మిటరీ మరియు కిచెన్ పునరుద్ధరణకు రూ. కోటి, అన్ని విభాగాలకు కలిపి రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (%=+ఖఖ%), నూజివీడు ట్రిపుల్ ఐటీ ప్రయోగశాలల్లో పరికరాలను సమకూర్చడానికి రూ. 12,17,39,355 మంజూరు చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆరోగ్య, సంరక్షణ, నైపుణ్యాభివృద్ధి, మౌలిక సదుపాయాలు, సౌకర్యాలను మెరుగుపరచడం ఎన్.టి.పి.సి లక్ష్యం కాబట్టి సహకారం అందించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విన్నవించారు.నూజివీడు ట్రిపుల్ ఐటి విద్యార్థులు తరపున తాను చేసిన విజ్ఞప్తికి నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గురు దీప్ సింగ్ సానుకూలంగా స్పందించారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

## యాగంటి క్షేత్రంలో మహిళా అఘోరి..

### పోలీస్ బందోబస్తు మధ్య స్వామి దర్శనం..

### సనాతన ధర్మం నా అభిమతం అఘోరి..



ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో..సంచలనంగా మారిన మహిళ అఘోరి...(నాగసాధు) శనివారం తెల్లవారుజామున బనగానపల్లె మండలంలోని యాగంటి క్షేత్రంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. శుక్రవారం రాత్రి కర్నూలు నుంచి యాగంటి క్షేత్రానికి పాదయాత్ర బయలుదేరిన అఘోరి కారణంగా కర్నూల్ హైవేలో ట్రాఫిక్ రాకపోకలకు ఇబ్బందిగా మారడంతో పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక పోలీసులు ఓర్వకల్లు నుంచి ప్రత్యేక వాహనంలో యాగంటి క్షేత్రానికి బందోబస్తు మధ్య తీసుకవచ్చారు. అయితే అర్ధరాత్రి సమయం కావటంతో రాత్రి క్షేత్రంలో బస చేసిన ఆమె శనివారం తెల్లవారుజామున ఆలయంలోకి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మం ప్రచారంలో భాగంగా దక్షిణ భారతంలో శైవ క్షేత్రాలను దర్శించుకుంటున్నట్లు తెలిపారు.

యాగంటి క్షేత్రానికి రాక సందర్భంగా బనగానపల్లె పోలీసులు బందోబస్తు చేశారు.



## మల్లన్న సన్నిధిలో టిడిపి నేత మాండ్ర దంపతులు, ఎమ్మెల్యే గిత్త జయసూర్య



నందికొట్కూరు నవంబర్ 9 పల్లె వెలుగు న్యూస్ శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను శనివారం ఉదయం నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య , టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మండ్రా శివానందరెడ్డి దంపతులు దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయ రాజగోపురం వద్దకు వచ్చిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య కు, టిడిపి నేత మాండ్ర శివానందరెడ్డి దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు సాదర స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామికి అభిషేకం, భ్రమరాంబికాదేవి అమ్మవారికి కుంకు మార్చనలు జరిపించుకున్నారు. దర్శనానంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణం లోని ఆశీర్వచన మండపంలో ఎమ్మెల్యేకు, మాండ్ర దంపతులకు వేదపండితులు వేదాశీర్వచనం పలికి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు మాండ సురేంద్ర నాద్ రెడ్డి,మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి,గణపురం చంద్రేష్, తెలివిత జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి,లక్ష్మాపురం మరియు పాతకోట టిడిపి నాయకులు మద్దిలేటి గౌడ్, షమీం, డీలర్ అయ్యన్న, డాక్టర్ నాగ శేషులు,



## మద్దిలేటయ్య క్షేత్రంలో కార్తీక మాస దీపాలను వెలిగించిన మహిళలు.

### శ్రీ మద్దిలేటీ స్వామి ఆదాయం 3 లక్షల 93వేల 460రూపాయలు.



బేతంచెర్ల నవంబర్ 9 పల్లె వెలుగు న్యూస్

బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం, ప్రముఖ వైష్ణవ క్షేత్రం అగు శ్రీ మద్దిలేటీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం నందు కొలువై ఉన్న, శ్రీ మద్దిలేటీ స్వామి, మహాలక్ష్మి అమ్మవార్లను, సూదూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామి, అమ్మ వార్లను దర్శించుకున్నారు. భక్తులు వేకువ జామునుండే గండదీపాలు, పుట్టువెంట్రుకలు, తలనీలాలు, అభిషేఖాలు వంటి మొక్కులు చెల్లించు కున్నారు.తద్వార శ్రీ స్వామి వారిసేవా టికెట్లు, లడ్డు ప్రసాదములు, రూముల బాడుగలు మొదలగు వాటి ద్వారా ఈ శనివారం ఆదాయం 3 లక్షల 93 వేల 460 రూపాయలు ఆదాయం సమకూరిందని ఉప కమిషనర్ %ౚ% దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు తెలిపారు. శ్రీ మద్దిలేటీ స్వామి దర్శనం నకు వచ్చిన మహిళా భక్తులు, ఆలయం ముందు కాయకార్పుర హారతులు అర్పించి కార్తీక దీపాలను వెలిగించారు. భక్త జన సందోహంతో దేవాలయ పరిసరాలు కిక్కిరిశాయి. ఆలయ సిబ్బంది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా పర్యవేక్షించారు.





## కొత్తూరు టెంపుల్ కు బయుదేరిన అన్నదాన రథం



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 09 . పల్లె వెలుగు న్యూస్** కొత్తూరు సుబ్బారాయుడు ఆలయం లో కార్తీక మాసం సందర్భంగా రొండో ఆదివారం అన్న ప్రసాద పంపిణీ చేయడానికి నంద్యాల పట్టణం లోని ఎన్జిఓ కాలనీ వాసులు శనివారం సాయంత్రం ప్రత్యేక వాహనం లో బయలు దేరారు.కొత్తూరు లో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం వరకూ దాదాపు 2వేల మందికి ఉచిత ప్రసాద వితరణ జరుగుతుంది అని నిర్వాహకులు తెలిపారు..కొత్తూరు ఆలయ ఈఓ రామకృష్ణ,ప్రధాన పూజారి నారాయణ స్వామి సహకారంతో నాలుగేళ్ల ఈవేడుకను జరిపామని ఈప్పటికి 8వేలమంది కి ఉచిత ప్రసాద వితరణ జరేగివుంటుందని ఈప్పుడు మరో 2వేల మందికి ఉచిత ప్రసాద వితరణ జరిగే అవకాశం ఉందని దాతలు శంకర రెడ్డి,గోవింద రెడ్డి,చింత కుంట రవి, బోయల కుంట నారాయణ రెడ్డి, పొన్నపురం సుబ్బయ్య, నాగేష్ తదితరులు తెలిపారు.



## గుర్తుతెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి



**బేతంచెర్ల నవంబర్ 9 పల్లె వెలుగు న్యూస్** మండల పరిధిలోని సిమెంట్ నగర్ గ్రామం వద్ద గల సుంకులమ్మ గుడి సమీపపాన శనివారం గుర్తుతెలియని వాహనం ఢీకొని సుగాలి రమేష్ నాయక్ (25 సం. లు ) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల మేరకు పాణ్యం మండలం తమ్మ రాజు పల్లెకు చెందిన రమేష్ నాయక్ నూతన ద్విచక్ర వాహనాన్ని తీసుకొని, శ్రీ మద్దిలేటి స్వామి క్షేత్రంలో పూజలు నిర్వహించుకుని, తిరిగి తమ రాజు పల్లెకు వెళుతుండగా ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో రమేశ్ నాయక్ అక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య దేవి భాయ్ ఒక కూతురు ఉన్నారు. సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సారా బట్టిలపై దాడులు

### బట్టిని ధ్వంసం చేస్తున్న సిఐ సురేష్ కుమార్ రెడ్డి,



**ఆత్మకూరు నవంబర్ 9 పల్లె వెలుగు న్యూస్** నాటు సారా తయారీ బట్టీలపై దాడులు నిర్వహించి బట్టీలను సారా తయారీకి సిద్ధంగా ఉన్న సారాబట్టిని ధ్వంసం చేసినట్లు సీఐ సురేష్ కుమార్ రెడ్డి తెలిపారు, సీఐ వివరాల మేరకు రాబడిన సమాచారం మేరకు మండలంలోని నల్ల కాలువగ్రామ సమీపంలో నల్లమల్ల అడవి ప్రాంతంలో సిబ్బందితో కలిసి దాడులు చేయడం జరిగిందన్నారు, ఈ దాడుల్లో సారా తయారు సిద్ధం చేసిన బట్టిని, సారా తయారీకి సిద్ధంగా ఉన్న 5, డ్రమ్ములలోని 750, లీటర్లు బెల్లపు ఊటను ధ్వంసం చేశామని తెలిపారు, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు, సారా తయారుచేసిన రవాణా చేసిన విక్రయించిన చట్ట రిత్యా నేరమని జీవనోపాధిగా కాకుండా సమాజంలో గౌరవంగా ఉండే వృత్తిని ఎన్నుకోవాలని అన్నారు, సారా అమ్మడం వల్ల ఉన్న ఊరిలో చుట్టుపక్కల ప్రాంతంలో మీ పాటు మీ కుటుంబం చిన్నచూపుకు గురవుతుందని అన్నారు, సమాజంలో గౌరవంగా బతికి తమ గ్రామాలను బాగు చేసుకోవాలని సారాకు సంబంధించిన సమాచారం ఏదైనా ఉంటే పోలీసులకు తెలియజేయాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు, ఈ దాడులలో సిఐతో పాటు సిబ్బంది శ్రీనివాసులు, బాలకృష్ణ, అమీర్, తదితరులు పాల్గొన్నారు,

## కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి కి ఘన నివాళి.

**నందికొట్కూరు నవంబర్ 9 పల్లె వెలుగు న్యూస్** కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 40 వర్ధంతి సందర్భంగా శనివారం నందికొట్కూరు పట్టణంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి మజీద్ మియా, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే సాయుధ పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేసిన మహోన్నతమైన కమ్యూనిస్టు నేత కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి అని వారు కొనియాడారు. ప్రజా ఉద్యమాలు చేస్తూ, దేశ విప్లవ రాజకీయాలను శాసించిన మొదటి తరం కమ్యూనిస్టు యోధుడిగా ఆయన చేసిన ఉద్యమాలు ఆదర్శనీయమని కొనియాడారు. కార్యక్రమంలో ఐ ఎఫ్ టు యు డివిజన్ అధ్యక్షుడు మౌలాలి, సహాయ కార్యదర్శిసామేలు, పి ఓ డబ్ల్యు నాయకురాలు చరిబి, లక్ష్మీదేవి, పి డి ఎస్ యు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మహబూబ్ బాషా, గణేష్, సహాయ కార్యదర్శి జగదీష్, సువర్ణ, చిన్నారి, వెంకటమ్మ, శ్యామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి



**నగరపాలక కమిషనర్, ఆర్వో ఎస్.రవీంద్ర బాబు**

**కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో....** యువతతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని నగరపాలక కమిషనర్, కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.రవీంద్ర బాబు అన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్-2025 కార్యక్రమంలో భాగంగా శనివారం అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు నమోదు, సవరణలు, తొలగింపునకు సంబంధించి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారు. దామోదరం సంజీవయ్య స్కూల్, టౌన్ మోడల్ స్కూల్, మాంటిస్సోరి స్కూల్, చెట్టుకింద బడి, వడ్డేగిరి, ఏ.క్యాంపు తదితర ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో కీలకమైందని, ప్రతీ ఒక్కరు ఓటుహక్కును వినియోగించుకొని మంచి ప్రజా



నాయకులను ఎన్నుకొని దేశాభివృద్ధికి పాటుపడాలని పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు ఉంటాయని, ప్రజలందరూ వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు.

# నంద్యాలలో మౌలానా ముస్తాక్ అహ్మద్ అభిమానుల సంబరాలు



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 09 . పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల పట్టణం గాంధీ చౌక్ నందు టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ గారికి రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నిక చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ రషీద్, సీనియర్ మైనార్టీ నాయకులు ఖాజా మౌలానా మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని పాటిస్తూ అదేవిధంగా రాష్ట్రం నలుమూలల మైనార్టీల్లో వైసిపి ప్రభుత్వ సాగించిన రాక్షస పాలనను అలాగే మైనార్టీల మీద జరిగిన అనేక దాడులను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ ప్రజల్లో తీసుకెళ్తూ ప్రతినిత్యం ప్రజల్లోనే ఉంటూ తెలుగుదేశం పార్టీ ని రాష్ట్రంలో అధికారంలో తెచ్చేవిధంగా తనవంతు కృషి చేసినందుకు రాష్ట్ర టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తక్ అహమ్మద్ కి సముచితమైన స్థానాన్ని కల్పించినందుకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి గౌరవనీయులు



పవన్ కళ్యాణ్ కి, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ కి మరియు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రంలో టీడీపీ నాయకులు ఇస్మాయిల్ సత్తార్ అబ్దుల్ హమీద్ , అబ్దుల్ రెహమాన్ మా భాష సత్తారు సద్దాం నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

**కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ ఐపియస్ .**

**ట్రాఫిక్ అవేర్ నెస్, కౌన్సిలింగ్ సెంటర్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ.**

**మైనర డ్రైవింగ్ చేసిన వారికి కౌన్సిలింగ్ ...**

**లఘు చిత్రాల ద్వారా అవగాహన.**



**కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో.......**ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతా మార్గదర్శకాలు, ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ అన్నారు.

ఈ సంధర్భంగా శనివారం కర్నూలు కొత్తపేట దగ్గర ఉన్న ఆధునీకరించిన ట్రాఫిక్ పోలీసు స్టేషన్ లో ట్రాఫిక్ అవగాహన మరియు కౌన్సిలింగ్ సెంటర్ ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ కర్నూలు లో రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ప్రమాదాలను తగ్గించేందుకు, ట్రాఫిక్ అంతరాయం లేకుండా సజావుగా సాగేందుకు ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతమైన డ్రైవింగ్ చేయాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఆటో డ్రైవర్లు తమ భద్రతకు, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

ఆటో డ్రైవర్లందరూ తప్పనిసరిగా ఆటోల రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. డ్రైవర్లు నిర్లక్ష్యపు డ్రైవింగ్, డ్రైవింగ్‌లో మొబైల్ ఫోన్లు ఉపయోగించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ఓవర్‌లోడింగ్ చేయడం వంటివి చేయకూడదన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఆటోలను నిర్ణీత ప్రాంతాల్లో మాత్రమే పార్కింగ్ చేయాలన్నారు.

మైనర్లు వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలుఎక్కువఅవుతున్నాయన్నారు. ఎవరైతే లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే మైనర్ల తల్లిదండ్రులను పిలిపించి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గారి చేత ట్రాఫిక్ రూల్స్ గురించి లఘు చిత్రాల ద్వారా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు.కర్నూలు లో 5 వేలకు పైగా ఆటోలు ఉన్నాయన్నారు. ఎవరైనా ఒక వ్యక్తి ఆటో ఎక్కడానికి చేయి చాపడంతో ఆటో వాళ్ళు వెంటనే ముందు వెనక ఆలోచించకుండా ఆటోని అక్కడనే ఆపుతున్నారన్నారు. ట్రాఫిక్ అంతరాయం కలుగుజేస్తూ, వెనుకవచ్చే వారికి ప్రమాదాలకు గురిచేయకూడదన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగనీయకుండా ఆటోలు




నడపాలన్నారు.ప్రతి ఆటోకు పోలీసు గుర్తింపు సంఖ్య తప్పనిసరిగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాలు , నేరాలను అరికట్టడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమన్నారు.

ఎక్కడైనా అనుమానాస్పద కార్య కలాపాలు జరిగినా డయల్ 112 కు గాని, డయల్ 100 కు గాని పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ జె.బాబు ప్రసాద్, ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ , కర్నూలు పట్టణ సిఐలు రామయ్యనాయుడు, నాగరాజా రావు, మురళీధర్ రెడ్డి, మధుసూధన్ గౌడ్, పవన్ కుమార్ , ట్రాఫిక్ ఆర్ ఎస్సై హుస్సేన్ , ఆటో యూనియన్ సంఘాలు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ సోషల్ మీడియా ప్రతినిధులపై అక్రమ అరెస్ట్ లు తగవు

**-వైఎస్సార్సీపీ సోషల్ మీడియావారిని పోలీసులు టార్గెట్ చేయడం సరికాదుజి**

**-మాజీ ఎమ్మెల్యే కాటసానిరాంభూపాల్రెడ్డి...**



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 09 . పల్లె వెలుగు న్యూస్** ):రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్సీపీ సోషల్మీడియాప్రతినిధులపైన పోలీసులు చేపడుతున్న అక్రమ అరెస్టను నిరసిస్తూ రాష్ట్ర వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మాజీ సీఎంజగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు అన్ని జిల్లా కేంద్రాలలో వైఎస్సార్సీపీ నాయకులు,మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు కలిసి జిల్లా ఎస్పీకి వినతి పత్రం అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ మేరకు శనివారం నంద్యాల జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ యుగంధరా బాబుకు నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడుమాజీ ఎమ్మెల్యే కాటసానిరాంభూపాల్రెడ్డి అధ్యక్షతన మాజీ ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాబ్బాష, మాజీ ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణిరెడ్డి, గంగుల బిజేంద్రారెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులుసూర్యనారాయణరెడ్డి, శిల్పాభువనేశ్వరరెడ్డి, యూనస్, రామలింగారెడ్డి, శివశంకర్ ఇతర నాయకులు వనతి పత్రంఅందజేశారు.

ఈ సందర్భంగా మాజీఎమ్మెల్యే నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్రెడ్డిమాట్లాడుతూ....రాష్ట్రవ్యాప్తంగావైఎస్సార్సీ పీకి చెందిన సోషల్మీడియా ప్రతినిధులను అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయం అన్నారు.అధికారపార్టీ, ప్రతిపక్షపార్టీ అన్న భేదం లేకుండా పోలీసులు చర్యలు



తీసుకోవాలనికోరారు. కేవలం అధికార పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులపై చర్యలను తీసుకోకుండా వైఎస్సార్సీపీ సోషల్మీడియా ప్రతినిధులను అరెస్ట్ చేయడం కక్షపూరిత చర్యగా తాము భావిస్తున్నామన్నారు. వ్యక్తిగత దూషణలు, ఆరోపణలు,కించపరిచే వ్యాక్యలు చేయడం ఎవ్వరికి తగవని అట్టివారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కేవలం వైఎస్సార్సీపీ సోషల్ మీడియా వారినే టార్గెట్చేయడం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ముందు నెరవేర్చకుండా డైవర్ట్ రాజకీయాలు చేయడం తగదన్నారు

---

## టీవీఎస్ ముబారక్ షోరూంలో దసరా దీపావళి సంబరాలు.

### లక్కిడిప్ విజేతలకు బహుమతులు అందజేసిన సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి.

**నందికొట్కూరు నవంబర్ 9 పల్లె వెలుగు న్యూస్** నందికొట్కూరు పట్టణంలోని ప్రముఖ టీవీఎస్ ముబారక్ షోరూమ్ యజమాని వజీర్ భాష తనయుడు అల్తాఫ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక టీవీఎస్ ముబారక్ షోరూంలో దసరా దీపావళి సంబరాలలో భాగంగా లక్కిడిప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎస్సై సురేష్ లు హాజరయ్యారు. దసరా దీపావళి సందర్భంగా టీవీఎస్ షోరూం నందు వాహనాలు కొనుగోలు చేసిన వారికి సూపర్ సెక్స్ ఆఫర్లను ఇవ్వడం జరిగిందని యజమాని వజీర్ భాష తెలిపారు.సూపర్ సిక్స్ ఆఫర్లను గెలుపొందిన లక్కీడిప్ విజేతలను సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. అనంతరం విజేతలైన ఎం రమణయ్య ( తుడిచర్ల) సురేష్ బాబు( నందికొట్కూర్) ఈ మద్దిలేటి( పగిడాల ) లకు సీఐ,ఎస్ఐ బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం టీవీఎస్ షోరూం కస్టమర్లతో సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి సమావేశమై వాహన దారులు తప్పనిసరిగా వాహన భద్రత నియమాలను పాటిస్తూ హెల్మెట్ తప్పక ధరించాలని, డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడరాదని సూచించారు. కార్యక్రమంలో



## అర్చకులు, వేదపండితులకే ఉద్యోగ, ఉపాధి కల్పించాలని సీఎం కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 09 . పల్లె వెలుగు న్యూస్** ):రాష్ట్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం తర్వాత రెండవ ఆధ్యాత్మిక ఆలయంగా విరాజిల్లుతూ, ప్రముఖ శైవక్షేత్రంగా, అష్టాదశ పీఠం, జ్యోతిర్లింగ క్షేత్రంగా నిత్య పూజలు అందుకుంటున్న శ్రీశైలం దేవస్థానంలో రాయలసీమ రీజన్ కు చెందిన అర్చకులు, వేద పండితులను మాత్రమే కొనసాగించి, తెలంగాణ, తమిళనాడు, కోస్తాంధ్ర అర్చకులు, వేద పండితులను బదిలీ చేయాలని, ఆ ఖాళీ స్థానంలో రాయలసీమ రీజన్ కు చెందిన అర్చకులు, వేదపండితుల తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నంద్యాల బ్రాహ్మణ సేవా సమాఖ్య ప్రతినిధులతో కలిసి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని శ్రీశైలం దేవాలయ పరిధిలో మొత్తం 63 మంది అర్చకులు, వేద పండితులు ఉద్యోగం చేస్తుండగా, స్థానికేతరులు 42 మంది కాగా, స్థానిక రాయలసీమ రీజన్ కు చెందిన అర్చకులు, వేదపండితులు కేవలం 21 మంది మాత్రమే ఉద్యోగం చేస్తున్నారని ఆమె ముఖ్యమంత్రి కి వినతి పత్రం ద్వారా వివరించారు. తెలంగాణ ప్రాంతం నుంచి 19 మంది, తమిళనాడు నాడు ప్రాంతం నుంచి ఒకరు, కోస్తాంధ్ర ప్రాంతం నుంచి 16 మంది , స్థానిక రాయలసీమ ప్రాంతం నుంచి కేవలం 21 మంది ఇలా మొత్తం 63 అర్చకులు, వేద పండితులు శ్రీశైలం దేవస్థానంలో ఉద్యోగం చేస్తున్నారని వివరించారు. ఇతర ప్రాంతం వారి వల్ల స్థానిక రాయలసీమ రీజన్ అర్చకులు, వేద పండితులకు అన్యాయం జరుగుతుందని, శ్రీశైలం దేవస్థానంలో స్థానిక రాయలసీమ అర్చకులు, వేద పండితులకే ఉద్యోగం కల్పించాలని ఎంపీ



డాక్టర్ బైరెడ్డి శబరి రాష్ట్ర దేవాధాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులను కోరారు.





## రూటా అధ్వర్యం లో ఘనంగా అంతర్జాతీయ ఉర్దూ దినోత్సవం



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 09 . పల్లె వెలుగు న్యూస్** ):ప్రముఖ ఉర్దూ రచయిత కవి సర్ మెహమ్మద్ ఇఖ్బాల్ జయంతి ని పురస్కరించుకుని రియాసతి ఉర్దూ టీచర్స్ అసోషియేషన్ ఆంధ్రప్రదేశ్, నంద్యాల జిల్లా శాఖా తరుపున నేషనల్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ నంద్యాల ఎందు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు . అనంతరం విద్యా అభివృద్ది విశేష కృషి చేసిన 10 మంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ సారే జహాc సె అఛ్ఛా హిందుస్తాన్ హమారా అను గితం ను రచించిన మోహమ్మద్ ఇఖ్బాల్ భారత దేశ విశిష్టతను చక్కగ నిర్వచించారని కోనాయాడాడు, ఉర్దూ భాషా అభివృద్ది కి తన వంతు సహకారం అందిస్తున్న అందిస్తున్న అందిస్తానని తెలియచేశారు. రూటా తరుపున ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించడం అభినందనీయం అని కొనియాడారు. ఉర్దూ డి.ఐ. హస్ముద్దీన్ మాట్లాడుతు ఊర్దూ పాఠశాలలు, విధ్యార్థులు మరియు ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సభాముఖంగా తెలియచేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు మోమిన్ సైఫుల్లా మాట్లాడుతు ఉర్దూ బాషా తియ్యదనాన్ని మోహమ్మద్ ఇఖ్బాల్ తన రచనల ద్వారా లోకానికి తెలియపరచారని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమం లో రూటా నాయకులు అబ్దుల్ కలాం,మోహమ్మద్ హనీఫ్, అఫ్జల్ బాషా, డి.యం.డి.యునూస్, మహబూబ్ బాషా, కె.కలిముల్లా, అబిద్ జిక్రియా అలి ఖాన్, రాష్ట్ర నాయకులు యం.వి.జమాన్, దస్తగిర్ బాషా, జాని బాషా,మస్తాన్ , నంద్యాల టిడిపి 6 వార్డు ఇంచార్జ్ పల్లె వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## గో హత్యను నిరోధించేందుకు కలసికట్టుగా పనిచేద్దాం..



### మహానంది క్షేత్రంలో అఘోరిని ప్రత్యేక పూజలు

**మహానంది నవంబరు 09 పల్లె వెలుగు న్యూస్**

దేశంలో ఎక్కడ గోహత్య,స్త్రీ హత్య జరగకుండా అందరం కలసికట్టుగా పోరాటం చేయాలని మహిళా అఘోరిని శివ విష్ణు బ్రహ్మ త్రిమూర్తి కోరారు.శనివారం ఉదయం శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకున్నారు.అనంతరం కళ్యాణ మండపంలో ఏఈఓ వై.మధు,వేదపండితులు రవిశంకర్ అవధాని,హనుమంత రావు,ఆంజనేయ శర్మలు స్వామివార్ల ప్రసాదాలను అందజేశారు.అనంతరం అఘోరిని మాట్లాడుతూ ప్రస్తుతం చిన్నపిల్లలు,మహిళలు పైన అఘాయిత్యాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టడం ప్రతి ఒక్కరిపై బాధ్యత ఉందన్నారు.సనాతన ధర్మాన్ని కాపాడడానికి,గోహత్యలు నిర్మూలించడానికి,దేవాలయాలపై జరుగుతున్న దాడులను లోక కళ్యాణం కోసం అన్ని దేవాలయాల దర్శనాలను



చేసుకుంటున్నారని తెలిపారు.మూడు దేశాలు తిరిగానని ఈ పోరాటం మాత్రం ఆపనని ఆమె తెలిపారు.ఎటువంటి అవాంతరాలు జరగకుండా ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి,సిబ్బంది ద్వారా పహారా నిర్వహించారు.

## యువతీ,యువకులకు జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలు కల్పన

### -ఇంటర్న్షిప్ వల్ల అనుభవం వస్తుంది




**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 09 .పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు శనివారం నాడు తెలంగాణ రాష్ట్రంలోనీ కాన్సార్టాక్స్ యు ఎస్ ఆధారిత కంపెనీ ఆద్వర్యంలో , ప్లేస్మెంట్ డ్రైవ్ మరియు ఇంటర్న్షిప్ డ్రైవ్ డిగ్రీ పూర్తి చేసిన,డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగ నియామక ప్రక్రియ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి ,కళాశాల ప్రిన్సిపాల్ కె. బి. వి.సుబ్బయ్య ,ప్లేసిమెంట్ ఆఫీసర్ ఇంతియాజ్ అహ్మద్ ,మరియు కాన్సార్టాక్స్ కంపెనీ హెడ్ ఆపరేషన్ సాయి , మేనేజర్ శ్రీకాంత్ ,సవిత ,రామ లక్ష్మి ,వినీత మరియు కళాశాల డిగ్రీ చదువుతున్న,పూర్తి చేసుకున్న విద్యార్థులు పాల్గొన్నారు.కళాశాల డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి గారు మాట్లాడుతూ ముందుగా మేము ఈ కాన్సార్టేక్ కంపెనీ ధన్యవాదాలు చెప్పుకుంటున్నాము,మా కళాశాల విద్యార్థులకు ఇంత మంచి అవకాశాన్ని కల్పించినందుకు .ఇక్కడికి వచ్చిన విద్యార్థులలో ఎంతో అయోమయం,కంగారు కనిపిస్తున్నాయి.ఎటువంటి భయం పెట్టుకోవద్దు ,మీకు వచ్చిన ఒక మంచి అవకాశం ఇది,మీరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకునే దానిని బట్టి మీ జీవితం ఉంటుంది.ఎక్కువ అనుభవం ఉన్న దానిని బట్టి కంపెనీలు మిమ్మల్ని తీసుకుంటారు,ఇంటర్న్షిప్ మీరు తక్కువగా తీసుకోకండి ఎందుకంటే ఇంటర్న్షిప్ వల్ల మీకు ఒక అనుభవం వస్తుంది,మీకు మీ జీవితంలో ఎటువైపు వెళ్ళాలి ,మీ కెరీర్ ఏంటి అని తెలుసుకొంటారు,కాబట్టి మీకు వచ్చిన ఒక గొప్ప అవకాశాన్ని మీరు వదులుకోకుండా ,ఎటువంటి కంగారు లేకుండా ఉపయోగించుకోండి.అందరికీ ఆల్ ది బెస్ట్,మీకు ఇందులో అవకాశం వచ్చిన రాకపోయినా పర్వాలేదు ,మీకు అంటూ ఒక అనుభవం వస్తుంది అని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ కె.బి.వి.సుబ్బయ్య మాట్లాడుతూ ముందుగా మన కళాశాల చైర్మన్ జి.రామకృష్ణ రెడ్డి కి,డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.నంద్యాల పరిసరాల ప్రాంతాలలోని ఎంతో మంది యువతీ,యువకులకు జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలు కల్పిస్తున్నారు.ఇంతకు ముందు నెల అక్టోబర్4 వ తేదీన కూడా హెడ్ ఆపరేషన్ సాయి ఆద్వర్యంలో ఎటువంటి జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాలు తమ సొంత ఖర్చుతో నిర్వహిస్తున్నారు,విద్యార్థులకు ఎంతగానో సహాయం అందజేస్తున్నారు మన చైర్మన్ రామకృష్ణ రెడ్డి , డైరెక్టర్ హేమంత్ రెడ్డి వారికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.అలాగే ఈ ప్లెస్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నటువంటి ప్లెస్మెంట్ ఆఫీసర్ ఇంతియాజ్ అహ్మద్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను,ఇందులో మీరు పాల్గొనడం వల్ల మీకు జాబ్ వచ్చిన రాకపోయినా అనుభవం ఏర్పడుతుంది .అలాగే మీ నైపుణ్యాలను మీరు పెంపొందించుకోవచ్చు,అలాగే మన కళాశాల ప్రతి 2 నెలలకు ఒకసారి ఇటువంటి ప్లేస్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.మీరు అందరూ మీకు వచ్చిన అటువంటి ఈ అవకాశంలో పాల్గొని ,మీ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి అని కోరుకుంటున్నాను అని తెలిపారు.

కాన్సార్టాక్స్ హెడ్ ఆపరేషన్ సాయి మాట్లాడుతూ అన్నిదానల్లో కన్నా అన్నదానం గొప్పది అంటారు ,కానీ నా దృష్టిలో అన్నిదానల్లో కన్నా విద్యాదానం గొప్పది.ఎందుకంటే అన్నదానం చేయడం వల్ల అప్పుడు మాత్రమే కడుపునిండుతుంది . కానీ మేము ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ చేయడం వల్ల ఎందరికో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం , మేము ఈ ఉద్యోగ అవకాశాలు కల్పించడం వల్ల వాళ్లకు వచ్చే డబ్బుల వల్ల వాళ్ళతో పాటు వాళ్ళ కుటుంబం కూడా కడుపు నింపుకోగాలుగుతారు,అందుకే నా దృష్టిలో విద్యాదానం గొప్పది.అలాగే ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తున్న చైర్మన్ సార్ కి ధన్యవాదాలు.అలాగే మాకు ఈ కళాశాల నుంచి ఎంతో మంచి విద్యార్థులను చూసాము,మీకు వచ్చిన ఈ అవకాశాన్ని మీరు ఉపయోగించుకోండి.ఎటువంటి కంగారు, భయం పెట్టుకోవద్దు,మీకు వచ్చినది మీరు తెలియచేయండి,అలాగే మీరు ఇంటర్వ్యూలో వెళ్లినప్పుడు మీ ఫేస్ మీద నవ్వు ఉండాలి,ఏమి అడిగిన నవ్వుతూ సమాధానం చెప్పాలి అలాగే అందరికీ ఆల్ ది బెస్ట్ అని తెలిపారు.

ప్లేస్మెంట్ ఆఫీసర్ ఇంతియాజ్ అహ్మద్ గారు మాట్లాడుతూ ప్లేస్మెంట్స్ మరియు ఇంటర్న్షిప్ అవకాశం అందజేస్తున్న కాన్సార్టాక్స్ కంపెనీకి ధన్యవాదాలు.అలాగే ఇది ప్రతి విద్యార్థికి ఒక గొప్ప అవకాశం ,మీ గొప్ప అవకాశాన్ని మీరు ఉపయోగించుకోవాలి.అలాగే గత 9 సంవత్సరాల నుంచీ ఈ కాన్సార్టాక్స్ కంపెనీ విద్యార్థులకు ప్లేసిమెంట్స్ అవకాశాన్ని కల్పిస్తుంది .ఇప్పుడు ఇక్కడ 2020 మరియు 2021 డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్లేస్మెంట్స్ డ్రైవ్ జరుగుతుంది.మీకు వచ్చిన ఈ అవకాశాన్ని మీరు సద్వినియోగ పరుచుకోవాలి అని తెలిపారు.




## పర్యావరణహితంగా ముఖ్యమంత్రి ప్రెస్ మీట్ ప్రాంగణం

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాను అభినందించిన ముఖ్యమంత్రి



**శ్రీశైలం. నవంబర్ 09 . పల్లె వెలుగు న్యూస్** ప్రకృతి పట్ల... పర్యావరణం పట్ల అధిక ప్రాధాన్యత ఇచ్చే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీశైలం పర్యటనలో ఒక విశేషం చోటు చేసుకుంది. శ్రీశైలం పాతాళగంగ ప్రవేశ ద్వారం పక్కన జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి పాత్రికేయుల సమావేశం నిమిత్తం ఏర్పాటు చేసిన ప్రాంగణం పర్యావరణహితానికి వేదిక అయింది. ఈ ప్రాంతంలో ఉన్న సీతాఫలం, నేరేడు, మేడి, గన్నేరు చెట్లను అలాగే ఉంచి ముఖ్యమంత్రి కార్యక్రమం నిమిత్తం ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి ఆకాశంలో వెళ్తున్నా కూడా... భూమిపై చెట్లను కొట్టి వేసే సంస్కృతి పాటించారు. కానీ నేటి సమావేశ ప్రాంతంలోనే ఈ చెట్లు ఉండడం.. ఆహ్లాదకర వాతావరణం ఉండడం విశేషం. ఈ విషయాన్ని గమనించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు... చెట్లను తొలగించకుండా ప్రకృతి హితంగా సమావేశ ప్రాంగణాన్ని ఏర్పాటు చేయడానికి చొరవ చూపిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాను, జిల్లా యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

## విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు.... ఎమ్మెల్యే బుడ్డా,

### చంద్రబాబుకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే బుడ్డా,



**ఆత్మకూరు నవంబర్ 9 పల్లె వెలుగు న్యూస్** సాంకేతికతను అందిపుచ్చుకొని అందరికీ అందుబాటులోకి తెచ్చి రాష్ట్రానికి అభివృద్ధి బాటలో నడిపించే విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు, శనివారం శ్రీశైలంలో సీప్లేన్ ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పుష్పగుచ్చంతో ఘన స్వాగతం పలికారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారిగా చంద్రబాబు సీప్లేన్ పర్యాటకానికి శ్రీకారం చుట్టారని అన్నారు, దీనివల్ల మల్లన్న భక్తులకు స్వామి అమ్మవార్ల దర్శనంతో పాటు పకృతి అందాలను ఆస్వాదిసు అవగాహన పెంచుకునేందుకు సాంతికేతను విస్తరింపజేశారని అన్నారు, ఓ పక్క సాంకేతికతను ప్రజలకు అందిస్తూనే మన పక్క రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక నాయకుడు చంద్రబాబు అని అన్నారు,

## మహానంది క్షేత్రంలో భక్తుల రద్దీ..



**మహానంది నవంబర్ 09పల్లె వెలుగు న్యూస్** మహానంది పుణ్యక్షేత్రంలో శనివారం కార్తీకమాసం శనివారం సెలవుదినం కావడంతో భక్తుల రద్దీతో కళకళలాడింది.వివిధ ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు మహానంది క్షేత్రంకు తరలివచ్చారు.వేకువ జాము నుంచే భక్తులు కోనేరులలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.మహానందీశ్వర స్వామివారికి అభిషేకం,శ్రీ కామేశ్వరి అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని,భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా,ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆలయ పరిసరాలు పర్యవేక్షించారు.అధికారులకు సిబ్బందికి తగు సూచనలు చేశారు.రాత్రి వరకు భక్తుల రద్దీ కొనసాగింది.






